# మన నాగరికత భారతదేశానికి పునాది

## మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం

### అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్

**అమరావతి,నవంబర్25:** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు.


TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


# పని ఒత్తిడితో బిఎల్‌వోల మృతి

### - సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు - నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,నవంబర్25(ఆర్ఎన్ఎ): తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుండి మంగళవారంనాడు నివేదికలను కోరింది. బీఎల్ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వినవాదానికి దారితీసింది. కేంద్ర ఎన్నికల సంఘం హడావిడి పక్రియపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి.


సంపుటి : 1 | సంచిక : 88 | బుధవారం 26-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.


# మోగిన నగారా..

## పంచాయతీ ఎన్నికల ప్రక్రియ షురూ

### షెడ్యూల్ ప్రకటించిన ఎస్ఈసీ.. అమల్లోకి కోడ్.. రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**12,728 సర్పంచ్, 1,12,242 వార్డు సభ్యుల స్థానాలకు మూడు విడతలుగా ఎన్నికలు**

**వచ్చే నెల 11, 14, 17 తేదీల్లో పోలింగ్.. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట దాకా..**

**2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ.. ఇద్దరికన్నా ఎక్కువ మంది పిల్లలున్నా పోటీకి అర్హులే**

**రాష్ట్రంలో గ్రామీణ ఓటర్లు 1,66,55,186 మంది.. మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువ**




**హైదరాబాద్, నవంబరు 25:** తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల నగారా మోగింది. గురువారం (నవంబరు 27) ప్రారంభమయ్యే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ.. డిసెంబర్ 17 నాటికి పూర్తికానుంది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మంగళవారం షెడ్యూల్ విడుదల చేశారు. ఎస్ఈసీ కార్యాల యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత.. అదేరోజు ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. డిసెంబరు 11, 14, 17 తేదీల్లో పోలింగ్ ఉంటుందని.. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను సంబంధిత విభాగాలు పూర్తిచేస్తాయని చెప్పారు. ప్రభుత్వం జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు ఎస్ఈసీ వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో.. తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టంచేశారు. ఈసీఐ అందజేసిన ఓటరు జాబితాను ఆధారంగా చేసుకొని తుదిఓటరు జాబితాను గ్రామపంచాయతీ, వార్డుల వారిగా ఇప్పటికే సిద్ధం చేసినట్టు రాణి కుముదిని వివరించారు. విడతలవారీగా చేపట్టే ఈ ఎన్నికలకు సంబంధించి.. నోటిఫికేషన్ జారీచేసే రోజు నుంచే ఆ విడత ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లూ పూర్తిచేశామని.. ఎక్కడా అడ్డంకులు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థంగా నిర్వహించేలా.. అన్ని జిల్లాల కలెక్టర్లతో సమన్వం చేసుకుంటామని ఎస్ఈసీ రాణి కుముదిని వెల్లడించారు.

# మెగా హైదరాబాద్

**జీహెచ్ఎంసీలో 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్ల విలీనం**

**విస్తరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం**

**ఇకపై ఓఆర్ఆర్ వరకు జీహెచ్ఎంసీ పరిధి**

**2 కోట్ల జనాభాతో మినీ తెలంగాణగా అవతరణ**

**2,735 చదరపు కి.మీ.తో దేశంలోనే అతిపెద్ద నగరం**

**ఓఆర్ఆర్ దాకా ఒకే రకమైన పట్టణ ప్రణాళిక**

**అధ్యయనానికి జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఆమోదం**

**గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. 1-2 నెలల్లో డివిజన్ల పునర్విభజన, కార్పొరేషన్ల విభజన పూర్తి.. అధికార వర్గాల వెల్లడి**



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, నవంబరు 25**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీకి ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)ను సరిహద్దుగా నిర్ణయించింది. దీంతో హైదరాబాద్ మహానగరం దేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరించనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో హైదరాబాద్ శివారులో ఉన్న 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం జీహెచ్ఎంసీ, తెలంగాణ మునిసిపాలిటీ చట్టాలను సవరించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియా సమావేశంలో తెలిపారు. విలీన ప్రక్రియలో అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. విలీనం కానున్నమునిసిపాలిటీల్లో కొన్నింటి పరిధి ఓఆర్ఆర్ అవతల కూడా విస్తరించి ఉంది. ప్రస్తుతం 150 మునిసిపల్ డివిజన్లతో ఉన్న జీహెచ్ఎంసీ పరిధి కొత్తవాటి విలీనంతో మూడింతలు పెరగనుంది. నగర పరిధి దాదాపు 2,735 చదరపు కిలోమీటర్లు ఉండనుంది. జనాభా దాదాపు రెండు కోట్లు ఉంటుంది. తాజాగా విలీన కానున్న 27 మునిసిపాలిటీలు, కార్పొరేషన్లపాలక మండళ్ల గడువు ముగిసి చాలా కాలమైంది. అక్కడ ఎన్నికలు నిర్వహించకపోవటంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగుస్తుంది.


మిగతా 2లో...


# ఏపీలో కొత్తగా 3 జిల్లాలు..

## - కొత్తగా పోలవరం, మార్కాపురం, మదనపల్లె

- రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా
- మార్కాపురం, మదనపల్లెతో కలిపి 3 కొత్త జిల్లాలు
- మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు
- మండపేట నియోజకవర్గం తూర్పులోకి
- అద్దంకి, కందుకూరు.. ప్రకాశంలో విలీనం
- ఇక 'వాసవీ పెనుగొండ మండలం'
- ఆదోని మండలం పునర్వ్యవస్థీకరణ
- కొత్తగా పెద్ద హరివాణం ఏర్పాటు



**అమరావతి, నవంబరు 25:** రాష్ట్రంలో మూడు కొత్త జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. పోలవరం ముంపు మండలాల వాసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు.. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను కొత్తగా ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసింది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలోని ఈ సబ్‌కమిటీ కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణను కొలిక్కితెచ్చింది. మంగళవారం సీఎంను కలిసి, సవరించిన అధ్యయన నివేదికను సమర్పించింది. అందులో మూడు కొత్త జిల్లాలు.. మార్కాపురం, మదనపల్లె, పోలవరంతో పాటు ఐదు రెవెన్యూ డివిజన్లు..(నక్కపల్లి, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె),కొత్తగా పెద్ద హరివాణం మండలంఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. సదరు నివేదికపై చంద్రబాబు ఉపసంఘం సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆ తర్వాత కూడా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. సుదీర్ఘ చర్చల అనంతరం నివేదికను సీఎం ఆమోదించారు. 3 కొత్త జిల్లాలు, 5 కొత్త రెవెన్యూ డివిజన్లు, ఒక కొత్త మండలం ఏర్పాటుకు ఉపసంఘం సిఫారసు చేసింది. కొన్ని నియోజకవర్గాలను, మండలాలను వేర్వేరు జిల్లాలు, డివిజన్లకు మార్చాలని సూచించింది. మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫైలును రెవెన్యూ శాఖ సిద్ధం చేస్తోంది. బుధవారం దానిని మంత్రులకు సర్క్యులేట్ చేసి ఆన్‌లైన్‌లోనే ఆమోదం తీసుకుంటారు. ఆ వెంటనే రెవెన్యూ శాఖ ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు జారీచేస్తుంది. అభ్యంతరాలకు నెల రోజులు గడువిస్తారు. ఆ తర్వాత తుది నోటిఫికేషన్ ఇస్తారు.

**ప్రతిపాదిత జిల్లాలు, డివిజన్ల స్వరూపం..**

ప్రస్తుతం రాష్ట్రంలో 26 జిల్లాలు, 77 రెవెన్యూ డివిజన్లు, 679 మండలాలున్నాయి. కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలం రాకతో ఇక 29 జిల్లాలు, 82 రెవెన్యూ డివిజన్లు, 680 మండలాలు అవుతాయి.

**5 రెవెన్యూ డివిజన్లు ఇలా..**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 77 రెవెన్యూ డివిజన్లకు మరో ఐదు కలవనున్నాయి. నక్కపల్లి, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని ఉపసంఘం ప్రతిపాదించింది. వాస్తవానికి మొదట 4 డివిజన్లకే సిఫారసు చేసింది. అయితే ముఖ్యమంత్రితో మంగళవారం సమావేశమైనప్పుడు.. కొత్తగా బనగానపల్లె నియోజకవర్గ కేంద్రాన్ని కూడా డివిజన్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.


మిగతా 2లో...


# కొన్నిసార్లు శిక్ష కన్న క్షమ మిన్న

**బూటు విసిరిన ఘటనను పట్టించుకోలేదు**

**హిందువులను కించపరచడమన్న ప్రశ్నే లేదు: మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్**



**న్యూఢిల్లీ, నవంబరు 25:**

కోర్టులో తనపై బూటు విసిరిన సంఘటనను తాను పట్టించుకోలేదని, ప్రభావితం కాలేదని మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ అన్నారు. తాను హిందువుల మనోభావాలను దెబ్బ తీశానన్న ప్రశ్నే తలెత్తదని చెప్పారు. పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన ఓ టీవీ ఛానెల్‌తో మాట్లాడారు. మధ్యప్రదేశ్‌లో ఓ విష్ణు విగ్రహం పునరుద్ధరణకు సంబం?ధించిన కేసు విచారణ సందర్భంగా 'పోయి, దేవుడికే చెప్పుకోండి' అని పిటిషనర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని నిరసన తెలుపుతూ కోర్టులో ఒకరు ఆయనపై బూటు విసిరారు. దీనిపై అడిగిన ప్రశ్నకు గవాయ్ సమాధానం ఇస్తూ 'నేను హిందువుల మనోభావాలను కించపరిచానన్న ప్రశ్నే లేదు. నేను గుడులు, దర్గాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు అన్నింటికీ వెళ్తాను. అన్ని మతాలనూ అమితంగా గౌరవిస్తాను' అని చెప్పారు. ఆ నిర్ణయం ఆ క్షణంలో తీసుకున్నదే తప్ప ముందుగా అనుకొని చేసినది కాదని అన్నారు. బూటు విసిరన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి ఇష్టపడలేదని చెప్పారు. కొన్నిసార్లు శిక్షించడం కన్నా క్షమించడం మంచిదని అన్నారు. వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్త అవసరమని ఈ సంఘటన రుజువు చేసిందని చెప్పారు. రిటైర్మెంట్ అయిన తరువాత ప్రభుత్వ పదవులు చేపట్టకూడదని బాధ్యతలు స్వీకరించిన రోజునే అనుకున్నానని చెప్పారు. దానికి కట్టుబడి ఉంటానన్నారు.

# మానుతున్న శతాబ్దాల గాయాలు

**నేడు ప్రపంచమంతా రామభక్తిలో మునిగింది**

**అయోధ్యలో రామ మందిరంపై ధ్వజారోహణం సందర్భంగా ప్రధాని మోదీ**

**అయోధ్య, నవంబరు 25:**

అయోధ్యలో రామమందిరం నిర్మాణంతో భారత ఆత్మకు శతాబ్దాలుగా అయిన గాయాలు మానుతున్నాయని, బాధ ఉపశమిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. నేడు భారత్‌తోపాటు మొత్తం ప్రపంచమే శ్రీరాముడి భక్తిలో మునిగిపోయిందని తెలిపారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం పూర్తయిన సందర్భంగా మంగళవారం ధ్వజారోహణం నిర్వహించారు. ఉత్సవ శోభ సంతరించుకున్న అయోధ్యా నగరంలో వేలమంది భక్తుల 'జైశ్రీరామ్' నినాదాల మధ్య ప్రధాని మోదీ కాషాయ జెండాను ఆలయ శిఖరంపై రిమోట్ ద్వారా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. '500 ఏళ్ల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరింది. ఈ ధ్వజారోహణ కార్యక్రమం ఎంతో ప్రత్యేకమైన దైవకార్యం. ఆలయంపై రెపరెపలాడుతున్న ఈ కాషాయ జెండా ఎప్పటికైనా అబ ద్ధాలపై నిజమే విజయం సాధించి తీరుతుందని నిరూపిస్తోంది' అని పేర్కొన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణం కోసం పోరాటం చేసిన చేసినవారితోపాటు ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి, రామ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. 'త్రేతాయుగం నాటి అయోధ్య మానవతకు నైతిక మార్గంగా ఉండేది. 21వ శతాబ్దపు అయోధ్య నూతన అభివృద్ధి విధానానికి చిహ్నంగా మారింది' అని తెలిపారు.



# మెగా హైదరాబాద్

**జీహెచ్ఎంసీలో 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్ల విలీనం**
**విస్తరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం**
**ఇకపై ఓఆర్ఆర్ వరకు జీహెచ్ఎంసీ పరిధి**
**2 కోట్ల జనాభాతో మినీ తెలంగాణగా అవతరణ**
**2,735 చదరపు కి.మీ.తో దేశంలోనే అతిపెద్ద నగరం**
**ఓఆర్ఆర్ దాకా ఒకే రకమైన పట్టణ ప్రణాళిక**
**అధ్యయనానికి జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఆమోదం**
**గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. 1-2 నెలల్లో డివిజన్ల పునర్విభజన, కార్పొరేషన్ల విభజన పూర్తి.. అధికార వర్గాల వెల్లడి**

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, నవంబరు 25

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీకి ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)ను సరిహద్దుగా నిర్ణయించింది. దీంతో హైదరాబాద్ మహానగరం దేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరించనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో హైదరాబాద్ శివారులో ఉన్న 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం జీహెచ్ఎంసీ, తెలంగాణ మునిసిపాలిటీ చట్టాలను సవరించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియా సమావేశంలో తెలిపారు. విలీన ప్రక్రియలో అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. విలీనం కానున్నమునిసిపాలిటీల్లో కొన్నింటి పరిధి ఓఆర్ఆర్ అవతల కూడా విస్తరించి ఉంది. ప్రస్తుతం 150 మునిసిపల్ డివిజన్లతో ఉన్న జీహెచ్ఎంసీ పరిధి కొత్తవాటి విలీనంతో మూడింతలు పెరగనుంది. నగర పరిధి దాదాపు 2,735 చదరపు కిలోమీటర్లు ఉండనుంది. జనాభా దాదాపు రెండు కోట్లు ఉంటుంది. తాజాగా విలీన కానున్న 27 మునిసిపాలిటీలు, కార్పొరేషన్లపాలక మండళ్ల గడువు ముగిసి చాలా కాలమైంది. అక్కడ ఎన్నికలు నిర్వహించకపోవటంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగుస్తుంది.

**విలీన ప్రతిపాదనపై అధ్యయనానికి బల్దియా ఓకే..!**

జీహెచ్ఎంసీలో 27 మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల విలీన ప్రతిపాదనపై అధ్యయనం చేసి నివేదికతో కూడిన అభిప్రాయం చెప్పేందుకు బల్దియా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గం నిర్ణయం నేపథ్యంలో విలీన ప్రతిపాదనను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌మంగళవారం కౌన్సిల్ ముందు ఉంచారు. జీహెచ్ఎంసీ చట్టం 1955 ప్రకారం విలీన ప్రతిపాదనపై అవసరమైన అధ్యయనం చేసి అభిప్రాయం తెలపాలని ఈ నెల 21న సర్కారు బల్దియాకు మెమో పంపింది. దీంతో టేబుల్ ఎజెండాగా ఈ అంశాన్ని కౌన్సిల్‌లో ప్రస్తావించగా మెజార్టీ సభ్యులు ఆమోదించారు. విలీన ప్రతిపాదనపై ఎంఐఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే, సర్కారు నిర్ణయంపై అభ్యంతరం తెలపడం సబబు కాదంటూ.. అభిప్రాయం చెప్పాలన్న ప్రతిపాదనను ఆమోదిస్తున్నట్టు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రకటించారు. జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ముగిసిన తర్వాతే విలీనం జరుగుతుందని ఓ అధికారి తెలిపారు. విలీనం అనంతరం మొత్తం ప్రాంతాన్ని విభజించే అవకాశం ఉందని ఓ అధికారి తెలిపారు. సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. డివిజన్ల పునర్విభజన, కార్పొరేషన్ల విభజన ఒకటి రెండు నెలల్లో పూర్తవుతుందని చెప్పారు.

**సమగ్రాభివృద్ధి కోసమే..**

జీహెచ్ఎంసీలో విలీనం కానున్న మునిసిపాలిటీల్లో శంషాబాద్, నార్సింగి, మేడ్చల్ పరిధి ఓఆర్ఆర్‌కు బయట 2-3 కి.మీ దూరం వరకు విస్తరించి ఉంది. ఇవి ఓఆర్ఆర్ గ్రోత్ కారిడార్‌లో ఉండడంతో అక్కడ పట్టణీకరణ శరవేగంగా జరుగుతోంది. మిగతా ప్రాంతాల్లో ఇంత వేగంగా పట్టణీకరణ లేదు. పైగా ఈ మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో అభివృద్ధి, పట్టణ ప్రణాళికలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పెరుగుతున్న పట్టణీకరణ ఒత్తిడిని, వనరుల పంపిణీలో అసమానతల వల్ల మౌలిక వసతుల కల్పనలో ప్రాంతాల మధ్య సమతుల్యత లోపించటాన్ని ప్రభుత్వం గుర్తించింది. మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఒకేతరహా అభివృద్ధి ప్రణాళికను అమలు చేసేదిశగా విలీన నిర్ణయం తీసుకుంది. అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం, అస్తవ్యవస్త కాలనీల ఏర్పాటును నిలువరించడం, జనాభా ఒత్తిడిని అధిగమించడం, విపత్తుల నిర్వహణను సులభతరం చేయడం, అన్ని ప్రాంతాలకు పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు తయారు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఓఆర్ఆర్ వరకు మెట్రోపాలిటన్ ప్రణాళికలను అమలుచేసే దిశగా విలీన ప్రక్రియను చేపట్టినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ నెల 21న జారీచేసిన మెమోలో తెలిపారు.

**అందరికీ ఒకే రకం వేతనాలు**

జీహెచ్ఎంసీ విస్తరణతో ఓఆర్ఆర్ అవతలి ప్రాంతాలకు కూడా హైదరాబాద్ ప్రధాన కేంద్రంలో ఉన్న సౌకర్యాలు లభించనున్నాయి. తాగునీటి నిర్వహణలో వాటర్‌బోర్డు ప్రస్తుతం ఔటర్ లోపలి ప్రాంతాల్లో ముఖ్య భూమిక పోషిస్తోంది. ఇకపై ఓఆర్ఆర్ అవతల ఉన్న కొన్ని ప్రాంతాలకు కూడా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో పారిశుధ్యం, ఇతర పనులను జీహెచ్ఎంసీ చూసుకోనుంది. విలీనం కానున్న 27 మునిసిపాలిటీ ఉద్యోగులు జీహెచ్ఎంసీ పరిధిలోకి రానుండటంతో వారి జీతభత్యాలు కూడా జీహెచ్ఎంసీనే చెల్లిస్తుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీలోని పారిశుద్ధ్య సిబ్బందికి ఇస్తున్నట్లుగానే విలీన ప్రాంతాల సిబ్బందికి కూడా వేతనాలు ఇస్తారు. మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల కార్యాలయాలన్నీ జీహెచ్ఎంసీలో సర్కిల్, జోనల్ కార్యాలయాలుగా మారుతాయి. అక్కడ పన్నుల విధానం కూడా జీహెచ్ఎంసీలో ఉన్నట్లుగానే మారుతుంది.

**జీహెచ్ఎంసీ.. మినీ తెలంగాణ**

విస్తరణ నేపథ్యంలో జీహెచ్ఎంసీ మినీ తెలంగాణగా మారనుంది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం కోటికి పైగా జనాభా ఉంది. విస్తరణ తర్వాత 2 కోట్లకు పెరగనుంది. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు సగం జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్లు. విస్తరణ తర్వాత దాదాపు 2,735 చదరపు కిలోమీటర్ల వరకు ఉండనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్ 8 వేల కోట్లు దాటగా.. విస్తరణ తర్వాత రూ.15 వేల కోట్లు దాటే అవకాశాలున్నాయి.

# ఏపీలో కొత్తగా పోలవరం, మార్కాపురం, మదనపల్లె జిల్లాలు

- **కొత్తగా పోలవరం, మార్కాపురం, మదనపల్లె**
- **రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా**
- **మార్కాపురం, మదనపల్లెతో కలిపి 3 కొత్త జిల్లాలు**
- **మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు**
- **మండపేట నియోజకవర్గం తూర్పులోకి**
- **అద్దంకి, కందుకూరు.. ప్రకాశంలో విలీనం**
- **ఇక 'వాసవీ పెనుగొండ మండలం'**
- **ఆదోని మండలం పునర్వ్యవస్థీకరణ**
- **కొత్తగా పెద్ద హరివాణం ఏర్పాటు**



**అమరావతి, నవంబరు 25:** రాష్ట్రంలో మూడు కొత్త జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. పోలవరం ముంపు మండలాల వాసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చిన మేరకు.. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను కొత్తగా ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసింది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలోని ఈ సబ్‌కమిటీ కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణను కొలిక్కితెచ్చింది. మంగళవారం సీఎంను కలిసి, సవరించిన అధ్యయన నివేదికను సమర్పించింది. అందులో మూడు కొత్త జిల్లాలు.. మార్కాపురం, మదనపల్లె, పోలవరంతో పాటు ఐదు రెవెన్యూ డివిజన్లు..(నక్కపల్లి, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె),కొత్తగా పెద్ద హరివాణం మండలంఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. సదరు నివేదికపై చంద్రబాబు ఉపసంఘం సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆ తర్వాత కూడా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. సుదీర్ఘ చర్చల అనంతరం నివేదికను సీఎం ఆమోదించారు. 3 కొత్త జిల్లాలు, 5 కొత్త రెవెన్యూ డివిజన్లు, ఒక కొత్త మండలం ఏర్పాటుకు ఉపసంఘం సిఫారసు చేసింది. కొన్ని నియోజకవర్గాలను, మండలాలను వేర్వేరు జిల్లాలు, డివిజన్లకు మార్చాలని సూచించింది. మార్పులు, చేర్పులకు సంబంధించిన ఫైలును రెవెన్యూ శాఖ సిద్ధం చేస్తోంది. బుధవారం దానిని మంత్రులకు సర్క్యులేట్ చేసి ఆన్‌లైన్‌లోనే ఆమోదం తీసుకుంటారు. ఆ వెంటనే రెవెన్యూ శాఖ ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్లు జారీచేస్తుంది. అభ్యంతరాలకు నెల రోజులు గడువిస్తారు. ఆ తర్వాత తుది నోటిఫికేషన్ ఇస్తారు.

**ప్రతిపాదిత జిల్లాలు, డివిజన్ల స్వరూపం..**

ప్రస్తుతం రాష్ట్రంలో 26 జిల్లాలు, 77 రెవెన్యూ డివిజన్లు, 679 మండలాలున్నాయి. కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలం రాకతో ఇక 29 జిల్లాలు, 82 రెవెన్యూ డివిజన్లు, 680 మండలాలు అవుతాయి.

**5 రెవెన్యూ డివిజన్లు ఇలా..**

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 77 రెవెన్యూ డివిజన్లకు మరో ఐదు కలవనున్నాయి. నక్కపల్లి, అద్దంకి, పీలేరు, మడకశిర, బనగానపల్లె రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని ఉపసంఘం ప్రతిపాదించింది. వాస్తవానికి మొదట 4 డివిజన్లకే సిఫారసు చేసింది. అయితే ముఖ్యమంత్రితో మంగళవారం సమావేశమైనప్పుడు.. కొత్తగా బనగానపల్లె నియోజకవర్గ కేంద్రాన్ని కూడా డివిజన్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**ఆదోని మండలాన్ని విభజించి..**

కర్నూలు జిల్లాలోని ఆదోని మండలాన్ని పునర్వ్యవస్థీకరించి కొత్తగా పెద్దహరివాణం మండలం ఏర్పాటు చేయాలన్న ఉపసంఘం సిఫారసును సీఎం ఆమోదించారు. దీంతో రాష్ట్రంలో మొత్తం మండలాల సంఖ్య 680కి చేరనుంది.

**ఉపసంఘం సిఫారసులు ఇవే..**

శ్రీకాకుళం జిల్లాలోని నందిగాం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చాలి. దీంతో టెక్కలి నియోజకవర్గమంతా ఒకే డివిజన్ పరిధిలో ఉంటుంది.

పాయకరావుపేట, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాల మండలాలను కొత్తగా ఏర్పాటు చేసే నక్కపల్లి డివిజన్‌లో కలపాలి.

నర్సీపట్నం డివిజన్‌లో ఉన్న వడ్డాది మాడుగుల, చీడికాడ మండలాలను అనకాపల్లి డివిజన్‌లోకి తీసుకురావాలి. దీనివల్ల మాడుగుల నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉంటుంది.

కాకినాడ జిల్లా సామర్లకోట మండలాన్ని పెద్దపురం డివిజన్‌కు మార్చాలి. అప్పుడు పెద్దాపురం నియోజకవర్గమంతా ఒకే డివిజన్ పరిధిలోకి వస్తుంది.

రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాలతో కూడిన మండపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం డివిజన్‌లో కలపాలి. అంటే నియోజకవర్గం మొత్తాన్నీ తూర్పుగోదావరిలో కలుపుతారన్న మాట. అప్పుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జిల్లా ఆరు అసెంబ్లీ స్థానాలకే పరిమితమవుతుంది. తూర్పు గోదావరి జిల్లాలోని నియోజకవర్గాల సంఖ్య 8కి చేరుతుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలం పేరు వాసవీ పెనుగొండగా మార్చాలి.

టీడీపీ యువనేత లోకేశ్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అద్దంకి డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదన.

ప్రస్తుతం బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేయాలి. సీఎం చంద్రబాబు హామీ ప్రకారం నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరు నియోజకవర్గాన్ని కూడా తిరిగి ప్రకాశం జిల్లాలోకి తీసుకురావాలి.

నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను గూడూరు డివిజన్‌లో కలపాలి. ప్రస్తుతం ఈ డివిజన్ తిరుపతి జిల్లాలో ఉంది. పలమనేరు డివిజన్‌లో ఉన్న బంగారుపాళ్యం మండలాన్ని చిత్తూరు డివిజన్‌లో కలపాలి. దీంతో పూతలపట్టు నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉంటుంది.

పలమనేరు డివిజన్‌లో ఉన్న చౌడేపల్లి, పుంగనూరు మండలాలను మదనపల్లె డివిజన్‌లో కలపాలి. కడప జిల్లా ఒంటిమిట్ట మండలాన్ని రాజంపేట డివిజన్‌లో కలపాలి. దీంతో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలన్నీ ఒకే డివిజన్‌లోకి వస్తాయి. శ్రీసత్యసాయి జిల్లా కదిరి డివిజన్‌లో ఉన్న అమడగూరు మండలాన్ని పుట్టపర్తి డివిజన్‌లో విలీనం చేయాలి. ఇదే జిల్లా గోరంట్ల మండలాన్ని పుట్టపర్తి డివిజన్ నుంచి.. తిరిగి పెనుకొండ డివిజన్‌లో కలపాలి. డోన్, నంద్యాల డివిజన్‌లో ఉన్న మండలాలను విడదీసి కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేయాలి. ఇందులో అవుకు, బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలాలు ఉంటాయి. బనగానపల్లె నియోజకవర్గానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

**29వ జిల్లాగా పోలవరం..**

ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను కొత్తగా ఏర్పాటుచేయాలని ఉపసంఘం ప్రతిపాదించింది. దీనిలో మొత్తం 11 మండలాలు.. రంపచోడవరం డివిజన్‌లోని 7 మండలాలు (రంపచోడవరం, దేవీపట్నం, వై.రామవరం, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి).. చింతూరు డివిజన్‌లోని 4 మండలాలు (యటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం) ఉంటాయి. నిజానికి ముంపు మండలాలతో తొలుత పోలవరం ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని ఉపసంఘం భావించినా సీఎం వద్దన్నారు. ముంపు మండలాల అభివృద్ధికి కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని లోగడ ఆయన అరకులో టీడీపీ నిర్వహించిన సభలో హామీ ఇచ్చారు. ఆ మేరకే జిల్లాను ఏర్పాటు చేద్దామని సూచించారు. దీంతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేయాలని ఉపసంఘం సిఫారసు చేసింది. పోలవరం నియోజకవర్గం దీని పరిధిలో లేకున్నా.. జిల్లాకు పోలవరం పేరు పెట్టడం గమనార్హం.

**మదనపల్లె జిల్లా**

మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాలు, 19 మండలాలతో 27వ జిల్లాగా దీనిని ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. దీనిలో మదనపల్లె డివిజన్‌లోని 11 మండలాలు (మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, ములకలచెరువు, కురబలకోట, పెద్ద తిప్పసముద్రం, బి.కొత్తకోట, చౌడేపల్లి, పుంగనూరు).. కొత్తగా ఏర్పడే పీలేరు డివిజన్‌లోని 8 మండలాలు.. (సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం) ఉంటాయి.

**మార్కాపురం జిల్లా**

ప్రకాశం జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు, మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లు, 21 మండలాలతో ప్రత్యేక మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలన్న ఉపసంఘం సిఫారసును ముఖ్యమంత్రి ఆమోదించారు. ఇది 28వ జిల్లా. ఇందులో మార్కాపురం డివిజన్‌లోని 9 మండలాలు (యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల).. క నిగిరి డివిజన్‌లో 12 మండలాలు (హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెద్ద చెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు) ఉంటాయి.

**9 జిల్లాల్లో మార్పుల్లేవ్!**

**ఊహాగానాలకు, కోరికలకు చెక్**

జిల్లాల పునర్వ్యవస్థీకరణలో కొత్త డివిజన్లు, మండలాల ఏర్పాటు, జిల్లా ప్రధాన కేంద్రాల మార్పుపై ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నుంచి మంత్రివర్గ ఉపసంఘానికి అనేక విన్నపాలు వచ్చాయి. అందులో అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి రాజంపేటకు.. పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రాన్ని భీమవరం నుంచి నరసాపురానికి మార్చాలన్న సూచనలు కూడా ఉన్నాయి. అయితే ముఖ్యమంత్రి ఈ అంశాల జోలికి ఇప్పుడు వెళ్లొద్దని, అవసరాన్ని బట్టి తర్వాత పరిశీలిద్దామని సూచించడంతో ఉపసంఘం ఆ ప్రతిపాదనలు చేయలేదని తెలిసింది. దీంతో జిల్లా, డివిజన్ కేంద్రాల మార్పుపై ఊహాగానాలకు, నేతల వినతులకు చెక్ పెట్టినట్లయింది. దీంతో విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పుచేర్పులనూ ప్రతిపాదించలేదు.

## విద్య వైద్యానికి..మహిళా సంక్షేమానికి పెద్దపీట

**రాయికల్, నవంబర్ 25:** విద్య వైద్యానికి మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్స్ లో మంగళవారం మండలానికి చెందిన 142మంది ఆడబిడ్డలకు...పట్టణానికి చెందిన 35 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలుపంపిణీ చేశారు. అనంతరం 25మందికి మంజూరైన 25లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులని...11మందికి మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో మొత్తం 910 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగిందని...నేడు 142 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రొసీడింగ్ పత్రాలను ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం ఇస్తుందని...మొదటగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్, తహశీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఎంపిఓ సుష్మ, పాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, గండ్ర రమాదేవి,



నాయకులు అచ్యుత రావు, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, రవీందర్ రెడ్డి, సురేందర్ నాయక్, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఒక్కరోజే 64 ఫిర్యాదులు నమోదు

**బడాబాబుల అక్రమాలపై సామాన్యుల పోరాటంహైడ్రా ప్రజావాణికి వరుసగా ఫిర్యాదులు**

**రోడ్లు, పార్కులు, వరద కాలువలపై అక్రమాలు**

**గూగుల్ మ్యాప్స్, రేవెన్యూ రికార్డులతో విచారణకమిషనర్ ఏవి రంగనాథ్ చర్యలు**







**హైదరాబాద్, 24 నవంబర్**
బడా బిల్డర్లు, ప్రభావశీలుల అక్రమాలపై సామాన్య ప్రజలు భయపడకుండా నేరుగా హైడ్రా ప్రజావాణి ముందు నిలబడ్డారు. రహదారులు, పార్కులు, పబ్లిక్ స్పేస్‌లు, వరద కాలువలపై జరుగుతున్న కబ్జాలను నిర్భయంగా వెల్లడిస్తూ సోమవారం మొత్తం 64 ఫిర్యాదులు ప్రజావాణికి చేరాయి. గతంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలకు హైడ్రా వెంటనే స్పందించడంతో ప్రజల్లో నమ్మకం పెరిగింది. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7.30 వరకు వరుసగా వచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. ఫిర్యాదుదారుల ముందే గూగుల్ మ్యాప్స్, రేవెన్యూ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ఆధారంగా ప్రతి ప్రాంతంలో పరిస్థితులు ఎలా మారాయో వివరించి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇచ్చారు.

**ప్రధాన ఫిర్యాదులు ఇలా..**
వోక్షిత్ హిల్ వ్యూ కాలనీ -వరద కాలువ మూసివేత మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని వోక్షిత్ హిల్ వ్యూ కాలనీ నివాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అడవి ప్రాంతం నుంచి వచ్చే వరద నీరు గాడి పట్టిన చెరువుకు చేరడానికి ఏర్పాటు చేసిన పైపులైన్లను స్థానిక నిర్మాణ సంస్థ పూర్తిగా ధ్వంసం చేసి, కాలువను మూసేసినట్లు వారు వివరించారు. దీంతో వరద, మురుగు నీరు కాలనీ మొత్తం నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదు చేశారు. హయత్‌నగర్- కాప్రాయి చెరువు అలుగులు మూసివేత రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలంలోని హరిహరపురం కాలనీ వాసులు, కాప్రాయి చెరువు అలుగులు మూసేయడంతో చెరువు నిండి తమ కాలనీలు మునిగిపోతున్నాయని తెలిపారు. ఈ సమస్యతో అండర్‌లో ఉన్న 20కు పైగా కాలనీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని హైడ్రాకు వివరించారు.

**పశుమాముల విలేజ్ - రహదారుల కబ్జా**
పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పశుమాముల గ్రామంలో 1982లో ఆమోదించిన 9 ఎకరాల లే ఔట్‌లో రహదారులు, కొన్ని ప్లాట్లు పొరుగు సర్వే నంబర్ 455లోని భూస్వామి చేత అక్రమంగా ఆక్రమించబడ్డాయని ప్లాట్ ఓనర్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

**అల్వాల్ వెంకటాపురం - ఓపెన్ బావి కబ్జా**
వెంకటాపురం బ్యాంక్ కాలనీలో 372 గజాల ఓపెన్ బావిని మట్టితో నింపి పబ్లిక్ యూజ్‌కు అనుకూలంగా ఉంచగా, ఇటీవల కొంతమంది తప్పుడు పత్రాలతో దీనిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని స్థానికులు తెలిపారు. జీహెచ్‌ఎంసీ పెట్టిన ఫెన్సింగ్‌ను కూడా తొలగించినట్లు పేర్కొన్నారు.

**సెరిలింగంపల్లి - ప్రభుత్వ భూములపై ముప్పు**
సెరిలింగంపల్లి మండలంలోని సర్వే నంబర్ 124/1లో ఉన్న 200 ఎకరాల ప్రభుత్వ భూమిని, గతంలో లీజుకు తీసుకున్న కంపెనీలు వాడకపోవడంతో ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. అయితే ఆ కంపెనీలు కొత్త పేర్లతో అదే భూమిని మళ్లీ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. హైడ్రా ప్రజావాణిలో సమస్యలు నిర్భయంగా వినిపిస్తున్న ప్రజల్లో హైడ్రా వ్యవస్థపై నమ్మకం రోజురోజుకీ పెరుగుతోందని అధికారులు పేర్కొన్నారు.

# నకిలీ కరెన్సీ రాకెట్ గుట్టురట్టు

**రూ.40 లక్షల విలువైన నకిలీ నోట్లు ముద్రణ**

**భోపాల్‌లో గోకుల్ధామ్ సొసైటీలో ఆధునిక ప్రింటింగ్ యంత్రాల స్వాధీనం**

**ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసిన మాజీ వైద్యుడే రాకెట్ సూత్రధారి**



**భోపాల్, 24 నవంబర్**
దేశాన్ని కలవరపరిచిన నకిలీ కరెన్సీ రాకెట్ మధ్యప్రదేశ్ ఖాండ్వా జిల్లాలో వెలుగులోకి వచ్చిన ఈ రాకెట్ వెనుక మాజీ ప్రభుత్వ వైద్యుడు ఉన్న విషయం పోలీసులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. రూ.500 నకిలీ నోట్లను భారీగా ముద్రించి, వివిధ రాష్ట్రాల్లో చెలామణి చేస్తున్న ఈ ముఠాను సిట్ అధికారులు అరెస్టు చేశారు. పెథియా గ్రామానికి చెందిన మౌలానా జుబేర్ అన్సారీ మహారాష్ట్రలో నకిలీ నోట్ల మార్పిడి చేస్తూ అరెస్టయ్యాడు. అన్సారీ ఇంటిపై నవంబర్ 2న దాడి చేసిన పోలీసులు రూ.19.78 లక్షల విలువైన నకిలీ నోట్లు, నోట్ కట్టింగ్ మెషిన్‌తో సహా పలు పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ దర్యాప్తును విస్తరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో అసలు సూత్రధారి డాక్టర్ ప్రతీక్ నవలఖే అని బయటపడటంతో అధికారులు షాక్ అయ్యారు. రహస్య సమాచారంతో నవంబర్ 23న భోపాల్‌లోని గోకుల్ధామ్ సొసైటీ ఫ్లాట్‌పై దాడి చేసిన పోలీసులు, చిన్న గదిలోనే ఆధునిక ప్రింటర్లు, కట్టర్లు, డ్రైయింగ్ మెషీన్లు, కంప్యూటర్లు వంటి నకిలీ నోట్ల తయారీలో ఉపయోగించే సామగ్రి కనిపించడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. డాక్టర్ ప్రతీక్‌తో పాటు గోపాల్ అలియాస్ రాహుల్, హర్దా దినేష్ గోర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. డాక్టర్ ప్రతీక్ గతంలో బుర్హాన్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేశాడు. అప్పటికే కోట్ల రూపాయల అక్రమాల కేసులు ఎదుర్కొని జైలుకు వెళ్లిన ఆయన, అక్కడే ఈ ముఠా సభ్యులతో పరిచయం ఏర్పరుచుకున్నాడు. జైలు నుంచి విడుదలైన తర్వాత వైద్య వృత్తిని వదిలి నకిలీ కరెన్సీ తయారీ వ్యాపారానికి పూర్తిగా మారిపోయాడు. గోకుల్ధామ్ సొసైటీ ఫ్లాట్‌ను రాకెట్ కేంద్రంగా మార్చి, పలు నగరాల్లో ఏజెంట్లను నియమించి నకిలీ నోట్లను విస్తృతంగా చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. భోపాల్ హోషంగాబాద్ రోడ్డులో ఒక నకిలీ ట్రావెల్ ఏజెన్సీని కూడా కార్యాలయంగా ఈ ముఠా వినియోగించింది. నాగ్‌పూర్, మాలెగావ్, జల్గావ్ వంటి ప్రాంతాలకు నకిలీ నోట్ల రవాణా ట్రాక్‌లు కూడా పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు ఈ ముఠా రూ.40 లక్షల విలువైన నకిలీ కరెన్సీని చలామణి చేసినట్లు అధికారులు తెలిపారు. నకిలీ నోట్లతో ఒక ఆస్తిని కూడా కొనుగోలు చేసినట్టు వివరించారు. ఈ భారీ కుంభకోణంపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది.

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలనా సమయంలో ప్రమాదం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తృటిలో తప్పిన ప్రమాదం**

**- ఫ్లోరింగ్ కుంగిపోవడంతో అధికారులు ఆందోళన - అప్రమత్తంగా స్పందించిన స్థానిక నాయకులు**



**వేములవాడ, 25 నవంబర్:** ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు మంగళవారం ఉదయం తృటిలో పెను ప్రమాదం తప్పింది. వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనుల పురోగతిని పరిశీలించేందుకు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆది శ్రీనివాస్ అక్కడికి వెళ్లారు. గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఫ్లోరింగ్ కుంగిపోవడంతో ఉన్న అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఆకస్మిక పరిణామంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రమాద సమయంలో సమీపంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వేగంగా స్పందించి, ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఫ్లోరింగ్ స్థితి, నిర్మాణ నాణ్యతపై వెంటనే నిర్వాహకులు విచారణ ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ప్రజల కోసం నిర్మించే ఇళ్ల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ, భవన నిర్మాణ ప్రమాణాలను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాల భారీ పంపిణీ

**7 మండలాల 5,329 మహిళా సంఘాలకు చెక్కుల అందజేత**

**మొత్తం రూ.304 కోట్ల పరిధిలో రుణాల విడుదల**

**మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, 25 నవంబర్:**
మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున వడ్డీ రహిత రుణాల పంపిణీ చేపట్టింది. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ఏడు మండలాల్లోని స్వయం సహాయక సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తూ మొత్తం రూ.304 కోట్ల రూపాయల రుణాలు విడుదల చేసినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లోని ఏడు మండలాల్లో మొత్తం 5,329 మహిళా సంఘాలకు రూ.5 కోట్లు 66 లక్షలు 16 వేల రూపాయల వడ్డీ రహిత రుణాలు అందించినట్లు వివరించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో వేలాది మహిళలు పాల్గొన్నారు. మహిళల ఆర్థిక స్థిరత్వం పెంచేందుకు ప్రభుత్వ పథకాలు మరింత ఉపయోగకరంగా రూపొందించబడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మండలాల వారీగా రుణాల పంపిణీ వివరాలు ప్రకటించారు. హుస్నాబాద్ మండలంలోని 445 సంఘాలకు రూ.46 లక్షలు, అక్కన్నపేటలోని 754 సంఘాలకు రూ.85 లక్షలు, కోహెడ మండలంలోని 964 సంఘాలకు రూ.1 కోటి 18 లక్షలు అందజేశారు. చిగురుమామిడి మండలంలోని 821 సంఘాలకు రూ.86 లక్షలు, సైదాపూర్ మండలంలోని 703 సంఘాలకు రూ.86 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని 775 సంఘాలకు రూ.74.42 లక్షలు, భీమదేవరపల్లి మండలంలోని 867 సంఘాలకు రూ.85 లక్షలు 16 వేల రూపాయల చెక్కులు అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

# టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి సీఐడీ నోటీసులు

**మంగళవారం సాయంత్రం విచారణకు హాజరు కావాలని ఆదేశం**

**2023 ఏప్రిల్‌లో వెలుగులోకి వచ్చిన చోరీ కేసు మళ్లీ దర్యాప్తు వేగవంతం**

**లోక్ అదాలత్ రాజీ నిర్ణయం, ఆస్తుల వివాదంపై కొత్త ఆరోపణలు**




**తిరుపతి, 25 నవంబర్ :**
తిరుమల పరకామణి చోరీ కేసులో రాష్ట్ర సీఐడీ అధికారులు టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు హాజరు కావాలని పేర్కొన్నారు. తిరుమల శ్రీవారి పరకామణిలో 920 అమెరికన్ డాలర్ల చోరీ కేసు మళ్లీ కొత్త మలుపు తిరగడంతో ఈ నోటీసులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పరాకమణి విభాగంలో 2023 ఏప్రిల్ 7న సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ విదేశీ కరెన్సీ చోరీ చేస్తూ విజిలెన్స్ అధికారుల చేత పట్టుబడ్డాడు. ఈ ఘటనపై అప్పటి టీటీడీ విజిలెన్స్ ఎస్‌ఐ సతీష్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అదే ఏడాది మే 30న విజిలెన్స్ అధికారులు రవికుమార్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ కేసును చేపట్టి డిసెంబర్ 2వ తేదీకి నివేదిక సమర్పించాలని సూచన వచ్చింది. ఈ కేసులో రవికుమార్ ఆస్తులపై రాజకీయ ఒత్తిడులు, లాభాల దృష్టితో జోక్యం జరిగిందన్న ఆరోపణలు ముందే వినిపించాయి. కేసు నుండి తనను తప్పిస్తే ఆస్తులను టీటీడీకి విరాళంగా ఇస్తానని రవికుమార్ చెప్పిన తర్వాత, అతని ఆస్తులపై పలువురు వైసీపీ నాయకులు దృష్టి సారించారని ఆరోపణలు వచ్చాయి. 2023 సెప్టెంబర్ 9న లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేయించేందుకు ప్రయత్నాలు జరగ్గా, టీటీడీ బోర్డు తీర్మానంతో కొన్ని ఆస్తులను స్వీకరించేందుకు చర్యలు ప్రారంభించడంతో పరాకమణి కేసు పక్కకు వెళ్లిపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కేసు మళ్లీ వెలుగులోకి వచ్చింది. సీఐడీ విచారణను వేగవంతం చేస్తూ సంబంధిత అధికారులను, మాజీ టీటీడీ సభ్యులను విచారణకు పిలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న మాజీ ఏవీఎస్‌వో సతీష్ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. విచారణలో కొత్త వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# మల్లన్నసాగర్‌పై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు ఘాటుగా ప్రత్యుత్తరం

**చెక్‌డ్యామ్ పేల్చివేతలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్‌రావు**

**ఇసుక మాఫియా అల్లరి, పోలీసులు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం**

**మల్లన్నసాగర్ నిర్మాణంపై 'నీ తాత కట్టిండా?' ప్రశ్నతో రేవంత్‌పై విమర్శల వర్షం**





**ఓదెల, 25 నవంబర్ :** మల్లన్నసాగర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెద్ద రాజకీయ కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో స్పందించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలోని చెక్‌డ్యామ్ పేల్చివేత ఘటన స్థలాన్ని గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించిన హరీశ్‌రావు, కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. "మల్లన్నసాగర్‌ను ఎవరు కట్టారు? నీ తాత కట్టిండా? కేసీఆర్ కట్టలేదు?" అంటూ ఆయన సీఎం రేవంత్‌పై నేరుగా ప్రశ్నించారు. గతంలో కూడా కాంగ్రెస్ పాలనలో చెరువులు, చెక్‌డ్యామ్‌ల పేల్చివేతలు జరిగినట్లు హరీశ్‌రావు ఆరోపించారు. భోజన్నపేట వద్ద హుస్సేన్ మియావాగు చెక్‌డ్యామ్‌ను కూడా ఇదే తరహాలో కూల్చివేశారని గుర్తుచేశారు. గుంపుల వద్ద చెక్‌డ్యామ్ సహజంగా కూలలేదని, స్థానిక రైతులు 'పేల్చారు' అని చెబుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఇసుక మాఫియాకు పెత్తనం పెరిగి, వేల కొద్దీ లారీలు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆరోపించారు. రైతుల ఫిర్యాదులు, ప్రజల వేదనలు ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

పెద్దపల్లిలో ఇటీవల జెలిటిన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఘటనలను ప్రస్తావించిన హరీశ్‌రావు, "వారిపై వెంటనే చర్యలు తీసుంటే నేటి గుంపుల చెక్‌డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకపోయేది" అని అన్నారు. మూడు రోజులు గడిచిన తర్వాత కూడా దోషులను పోలీసులు పట్టుకోకపోవడం కాంగ్రెస్ నాయకులకు రక్షణ కల్పిస్తున్నదనే అభిప్రాయాన్ని బలపరుస్తోందన్నారు. కాళేశ్వరాన్ని కూలిందంటూ విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులే చెక్‌డ్యామ్‌లను రాత్రికి రాత్రే పేల్చివేస్తున్నారని ఆరోపించారు. "కాళేశ్వరం నశించిందని చెబుతున్నరు మరి మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకెళ్తున్న నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?" అంటూ ప్రశ్నించారు. ఎండాకాలం రాకముందే గుంపుల చెక్‌డ్యామ్‌ను తిరిగి నిర్మించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇసుక మాఫియాలో కొందరు మంత్రుల వాటాలు ఉన్నాయని, రాత్రివేళల్లో పెద్ద శబ్దాలు వినిపించాయని మత్స్యకారులు వెల్లడించినట్టు చెప్పారు. రైతుల నోట్లో మట్టికొట్టే చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందని ఆరోపించారు. "కేసీఆర్ కట్టుడు కాంగ్రెస్ కూలగొట్టుడు" అంటూ ప్రభుత్వంపై ఫైర్ అయిపోయిన హరీశ్‌రావు, రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను ధ్వంసం చేస్తున్న నిందితుల నుండి రూ.24 కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియా అల్లరిపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# రేవంత్‌పై కేటీఆర్ విమర్శల వర్షం

**ఒక్క దెబ్బతో అదానీ-అంబానీలను క్రాస్ చేయాలన్న ప్లాన్**

**హిల్ట్ పాలసీ అవినీతి కోసం రూపొందించిందే అని ఆరోపణ**

**పారిశ్రామిక వాడల భూములు ప్రైవేటు చేతుల్లోకి వెళ్తున్నాయన్న విమర్శ**

**తెలంగాణ వనరులను కాపాడేందుకు విద్యార్థులే ముందుకు రావాలని పిలుపు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, 25 నవంబర్ :** తెలంగాణ ప్రభుత్వ హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రమైన విమర్శలు చేశారు. 9,292 ఎకరాలను ధారాదత్తం చేసేందుకు తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ ప్రజల భవిష్యాన్ని తాకట్టు పెట్టే పథకమని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఈ పాలసీ ద్వారా "ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను కూడా క్రాస్ చేయాలని చూస్తున్నాడు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు, సామాన్య ప్రజల భవిష్యత్తుపై ప్రభావం పడే నిర్ణయాలను ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. గత 50%-%60 ఏళ్లుగా 21 పారిశ్రామిక వాడలు సంప్రదాయంగా హైదరాబాద్ పరిధిలో ఏర్పడ్డాయని, ప్రజల నుంచి తీసుకున్న భూములను పరిశ్రమలకు అందించడమే లక్ష్యమై ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడు అదే భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు నిర్మించేందుకు ఉపయోగించుకోవాలని అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం కాలంలో వచ్చిన రెగ్యులరైజేషన్ అభ్యర్థనలపైనా పరిశ్రమలే ఉండాలని, కాలుష్య రహిత రంగాలు మాత్రమే అనుమతించాలని స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేశామని చెప్పారు. అందుకే గ్రిడ్ విధానాన్ని తీసుకొచ్చామని వివరించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా ప్రయోజనాల కోసం మొత్తం భూములను ధారాదత్తం చేయాలని చూస్తోందని కేటీఆర్ ఆరోపించారు. హిల్ట్ పాలసీ క్రింద లక్షన్నర రూపాయల విలువ గల స్థలాలను 10 వేల రూపాయల చెల్లింపుతోనే ఇచ్చే విధానం అవినీతి పథకానికి నిదర్శనమని ఆయన అన్నారు. రేవంత్ అనుయాయులు, బంధువులు ఇప్పటికే ఆ భూములపై ఒప్పందాలు చేసుకున్నట్లు తన వద్ద సమాచారం ఉందని చెప్పారు. పారిశ్రామిక వాడల విలువైన భూములను అమ్మేసి నాలుగు%-%ఐదు లక్షల కోట్ల భారీ కుంభకోణానికి పునాది వేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. "మరి ఈ ఆస్తులు రేవంత్ మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని సంపదలు అవుతాయి" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ వనరులను కాపాడుకోవడం విద్యార్థుల బాధ్యత కూడా అని కేటీఆర్ పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, ఒప్పందాలు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినా అమలు చేయలేదని అన్నారు. ముస్లింలకు బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి, వాటిని అమలు చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన బీసీ హామీలుగూడా నెరవేర్చలేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచడానికి కోర్టు అడ్డుపడినా, మిగిలిన హామీలను ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణను బీఆర్ఎస్ ఎంత ప్రేమతో కాపాడిందో ఏ పార్టీ చేయలేదని, ఇప్పుడు అదే తెలంగాణను రేవంత్ ప్రభుత్వం అరాచకాలతో దెబ్బతీస్తోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. విద్యార్థులు కాంగ్రెస్ పాలనపై రణభేరి మోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ సముద్ర రంగంలో భారత నౌకాయాన కొత్త శక్తి

**భారత నౌకా నిర్మాణశాలలు ప్రపంచ వేదికపై దూసుకెళ్తున్నాయని మంత్రి వ్యాఖ్య**

**ఆధునిక రక్షణ నౌకలు, డిజైన్-ఆటోమేషన్ సామర్థ్యం ప్రధాన బలం**

**నౌకా తయారీ, మరమ్మతులు, ఇన్నోవేషన్‌లకు భారత్ గ్లోబల్ హబ్ వైపు**

**కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**




**న్యూఢిల్లీ, 25 నవంబర్:** భారత నౌకా పరిశ్రమ గ్లోబల్ స్థాయిలో వేగంగా ఎదుగుతోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దేశంలోని నౌకా నిర్మాణశాలలు ఇప్పుడు ప్రపంచ ప్రమాణాలకు సరితూగే నౌకలను నిర్మించే స్థాయికి చేరాయని, రక్షణ నౌకలు, ఆటోమేషన్, డిజైన్ సామర్థ్యాలు భారత ముందడుగుకు ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు. భారత నౌకా నిర్మాణశాలలు ఆధునిక ప్లాట్‌ఫార్మ్‌లు, అత్యాధునిక రక్షణ నౌకలు, ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నాయని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఈ సమగ్ర శక్తి భారతదేశాన్ని ప్రపంచ సముద్ర రంగంలో కీలక కేంద్రంగా నిలబెడుతోందని వివరించారు. నౌకాయాన రంగంలో భారత ఆత్మనిర్భరత వేగంగా పెరుగుతున్నదని మంత్రి అభిప్రాయపడ్డారు. నౌక నిర్మాణం మాత్రమే కాదు, మరమ్మతులు, సముద్ర ఇన్నోవేషన్ కేంద్రాల ఏర్పాటులో కూడా భారత్ ముందుకు సాగుతున్నదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. డిజైన్, ఆటోమేషన్ రంగాల్లో దేశీయ నిపుణుల సామర్థ్యం ప్రపంచఉన్నత ప్రమాణాలకు చేరిందని భావ వ్యక్తం చేశారు. ప్రపంచ నౌకా మార్కెట్‌లో భారత్ కీలక హబ్‌గా అవతరించే రోజులు దూరంలో లేవని, దేశం చేపడుతున్న వ్యూహాలు సముద్రరంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేస్తున్నాయని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

# నన్ను టార్గెట్ చేస్తే మీ పునాదులు కదులుతాయ్

**మమతా బెనర్జీ హెచ్చరిక**

**బీజేపీకి తనను ఎదుర్కొనే దమ్ము లేదని వ్యాఖ్య**

**ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై ప్రశ్నలు**

**ఎస్ఐఆర్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన బెంగాల్ సీఎం**



**బన్‌గావ్, 25 నవంబర్ :** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, బీజేపీపై మరోసారి తీవ్ర స్థాయిలో స్పందించారు. తనను టార్గెట్ చేయాలని బెంగాల్‌లో ప్రయత్నిస్తే, దేశవ్యాప్తంగా బీజేపీ పునాదులే కదిలిపోయే పరిస్థితి వస్తుందని ఆమె హెచ్చరించారు. తమతో రాజకీయంగా పోరాడే దమ్ము ఆ పార్టీకి లేదని, బెంగాల్‌లో తాను ఓడిపోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా బన్‌గావ్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదని, అది ఇప్పుడు "బీజేపీ కమిషన్"లా మారిపోయిందని మమత ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో కూడా ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగానే ఫలితాలు అలా మారాయని, అక్కడ బీజేపీ వేసిన ప్లాన్‌ను ప్రతిపక్షాలు అంచనా వేయలేకపోయాయని ఆమె విమర్శించారు. అసలు అక్రమ బంగ్లాదేశీయులను తొలగించడమే లక్ష్యమైతే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇదే ప్రక్రియ ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. అలా అయితే "డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలున్న ప్రాంతాల్లో కూడా చొరబాటు దారులు ఉన్నట్లేనేగా?" అంటూ ప్రశ్నించిన మమత, ఈసీ తీసుకుంటున్న నిర్ణయాల వెనుక రాజకీయ ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పూర్తయ్యాక వెలువడే ముసాయిదా ఓటర్ల జాబితా ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. గందరగోళం సృష్టించి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే ఇది అని ఆమె ఆరోపించారు. ఈ ప్రక్రియను తొందరపెట్టకుండా రెండుమూడేళ్లపాటు నిష్పాక్షికంగా నిర్వహిస్తే తన ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని మమత పేర్కొన్నారు. బీజేపీ తనను ఇరుకున పెట్టడం సాధ్యం కాదని, తమతో రాజకీయంగా ఆటలాడే ప్రయత్నాలు విఫలమవుతాయని హెచ్చరించారు. బెంగాల్ ప్రజలు తమ హక్కులపై చాలా స్పష్టంగా ఉన్నారని, బీజేపీ చేస్తున్న చర్యలన్నీ తిరిగి వారికే బూమరాంగ్ అవుతాయని మమత చెప్పారు.

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక విషయాలు

**బర్హాన్ వని మృతికి ప్రతీకారంలో ఉమర్**

**న్యూఢిల్లీ,నవంబర్25:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నవంబర్ 10వ తేదీన కారు బాంబు దాడి జరిగిన ఘటనలో ఉమర్ ఉన్ నబీ అనే డాక్టర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు అరెస్ట్ అయిన టెర్రరిస్టులను విచారించగా పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. 2016లో భద్రతా దళాల కాల్పుల్లో టెర్రరిస్ట్ బుర్హాన్ వని చనిపోయాడు. అతడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ఉమర్ భావించినట్లు సమాచారం. అతడు ఆత్మాహుతి దాడికి పాల్పడటానికి ఇది ఫరీదాబాద్ అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన టెర్రరిస్ట్ డాక్టర్ ముజమిల్ షకీల్.. ఉమర్‌కు 'ఎమిర్' అన్న బిరుదు ఇచ్చాడు. ఇక, అప్పటినుంచి ఉమర్ తనను తాను మిగిలిన టెర్రరిస్టులకు ఓ పరిపాలకుడిగా.. నాయకుడిగా.. యువరాజుగా చెప్పుకునే వాడని సమాచారం.

## దేశానికి ఒక వెలుగు రాజ్యాంగం



దేశానికి దిక్సూచి మన రాజ్యాంగం
అణగారిత నుండి సమాజానికి నాగరికత నేర్పిన గ్రంథం
చీకటిని పారదోలి ఒక వెలుగును నింపిన రాజ్యాంగం
దేశమనే దేహానికి గుండె లాంటి రాజ్యాంగం!!

దేశ నడవడిక దేశ ప్రగతికి రాజ్యాంగం
ప్రజలకు ప్రజాస్వామ్యానికి రక్షణ కల్పించేది
ప్రజాస్వామ్యానికి ప్రజలకు పవిత్ర గ్రంథం
హక్కులను రక్షించేది దేశ సంపద రాజ్యాంగం!!

భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం
భావితరాలకు బాట రాజ్యాంగం
రాజ్యాంగంతో అందరికీ సమన్యాయ పాలన
రాజ్యాంగంతో అందరికీ సమన్యాయ అవకాశాలు

అందరికీ పవిత్ర గ్రంథం రాజ్యాంగం
మన రాజ్యాంగాన్ని మనం గౌరవిద్దాం
మన రాజ్యాంగాన్ని మనమే కాపాడుకుందాం!!

**దేవులపల్లి రమేశ్**
సిద్దిపేట, నంగునూర్
9963701294



## పాత్రకోసం 15కేజీల బరువు పెరిగా

శ్రద్ధాకపూర్ నటిస్తున్న సంచలనాత్మక బయోపిక్ 'ఈఠా'. మరాఠీ జానపద కళాకారిణి విఠాబాయి నారాయణ్ గావ్కర్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో విఠాబాయిగా శ్రద్ధాకపూర్ కనిపించనున్నది. బ్లాక్‌బస్టర్ 'ఛావా' చిత్రాన్ని రూపొందించిన లక్ష్మణ్ ఉటేకర్ ఈ చిత్రానికి దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. వచ్చే ఏడాది సమ్మర్‌కే సినిమాను విడుదల చేయాలనే తలంపుతో ముందుకెళ్తున్నారు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్. ఇదిలావుంటే.. ఈ సినిమా లొకేషన్లో శ్రద్ధాకపూర్ కాలికి గాయమైంది. దాంతో షూటింగ్ వాయిదా పడింది. పెద్ద కట్టుతో ఉన్న తన కాలి ఫొటోను రీసెంట్‌గా శ్రద్ధ తన సోషల్‌మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాంతో జరిగిన ప్రమాదం గురించి క్లారిటీ ఇచ్చారు శ్రద్ధా కపూర్. 'ఈ పాత్ర కోసం 15కేజీలు బరువు పెరిగాను. పాత్రకోసం చీరకట్టుతోపాటు బరువైన ఆభరణాలు ధరించాల్సొచ్చింది. దాంతో డాన్స్ సమయంలో ఇబ్బందులు తలెత్తాయి. కాలి కండరాలు ఒత్తిడికి గురి అయ్యాయి. రెస్ట్ ఓ వారం మాత్రమే. మళ్లీ షూటింగ్ మొదలుపెట్టేస్తా.' అని పేర్కొన్నారు శ్రద్ధాకపూర్.

# హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి

### సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాక



స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు.

# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే..

### కొట్టిపడేసిన హీరో రామ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

# ద్రౌపది గాంభీర్యం

రిచర్డ్ రిషి హీరోగా 'ద్రౌపది 2' పేరుతో ఓ చిత్రం రూపొందుతున్నది. రక్షణ ఇందుచూడన్ ఇందులో టైటిల్‌రోల్‌ని పోషిస్తున్నది. మోహన్.జి దర్శకుడు. చోళ చక్రవర్తి నిర్మాత. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ద్రౌపదిదేవి పాత్ర పోషిస్తున్న రక్షణ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఆమె గాంభీర్యంగా, హుందాగా కనిపిస్తున్నారు. ఆమె కట్టు, బొట్టు, ఆహార్యం ఆకట్టుకునేలా ఉంది. నేపథ్యంలో కనిపిస్తున్న సెట్ వర్క్ చూస్తుంటే సినిమా స్థాయి అర్థమవుతున్నది. అన్ని కార్యక్రమాలనూ పూర్తి చేసి త్వరలోనే సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. నట్టి నటరాజ్, వై.జి.మహేంద్రన్, నాడోడిగల్ భరణి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మాటలు: పద్మ చంద్రశేఖర్, కెమెరా: ఫిలిప్ ఆర్.సుందర్, సంగీతం: గిబ్రాన్ వైబోధ, నిర్మాణం: జి.ఎం.ఫిల్మ్ కార్పొరేషన్, నేతాజీ ప్రొడక్షన్స్.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# గార్ల మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన



**తొవ్వ, గార్ల నవంబర్ 25టీ**

గార్ల మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్రృత పర్యటనలో భాగంగా సత్యనారయణ పురం గ్రామం లో గార్ల సహకార పరపతి సంఘం అధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. అనంతరం ముల్కనూర్ , జీవంజిపల్లి,చిన్న బంజర,వస్త్రాం తండా,లింగ్యా తండా గ్రామాలలో 5.82 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన లింక్ బిటి రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందీరా మహిళ శక్తి సంబురాలలో గార్ల మహిళ స్వయం సహయక సంఘాలకు ఉచితంగా అందిస్తున్న ఇందీరమ్మ చీరలను పంపిణి చేశారు.నియోజకవర్గంలోని 3193 మంది స్వయం సహయక సంఘాలకు 2,86,93,948 కోట్ల రూపాయల వడ్డి లేని బుణాల చెక్కును మహిళ సోదరమణులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,గార్ల సొసైటి చైర్మెన్ వడ్లముడి దుర్గాప్రసాద్, గార్ల మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు,ప్రోగ్రాం స్పెషల్ ఆఫిసర్ కాశయ్య,స్థానిక తాహశీల్ధార్,ఇల్లందు,టేకులపల్లి,బయ్యారం,గార్ల ఎంపీడీవో, ఏపీఎం రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ ,మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ ఝాన్సీ,మన్నెపల్లి సైదయ్య,గంగవత్ రాంసింగ్,పాల్తియా కిషన్,చాంద్ మాల్ రవి, బానోత్ మోతిలాల్,షైక్ యాకూబ్ పాషా,రాజీవ్ నాయుడు,లెనిన్,రాంసింగ్,కోళ్ల కుమార్ జాటోత్ రమేష్,వెంకయ్య,సురేష్,బోడ శ్రీకాంత్ సురేందర్,సురేష్,పళ్ళ నరసయ్య,మాన్సింగ్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్న నూతన లేబర్ చట్టాలను రద్దు చేయాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ప్రతులు దగ్ధం చేసి నిరసన



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 25

కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్న నూతన లేబర్ చట్టాన్ని వెంటనే రద్దుచేసి కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొరిగే సోములు నూతన లేబర్ చట్టాన్ని వెంటనే రద్దుచేసి కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొరిగే సోములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియూ ఆధ్వర్యంలో స్థానిక రామన్నపేట పాత బస్టాండ్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్లకు ఊడిగం చేసి కార్మికుల శ్రమను దోచుకునేందుకు, పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసేందుకు బీజేపీ నూతన లేబర్ చట్టాన్ని తీసుకువచ్చిందని దీని మూలంగా కొట్లాడి మంది కార్మికులు ఇబ్బంది పడతారని అన్నారు. వెంటనే నూతన లేబర్ కోడ్ ను రద్దు చేయాలని లేని పక్షంలో ఢిల్లీ రైతు పోరాటంల మరో కార్మిక పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగాల మారయ్య,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య,బజారు హమాలి సంఘం అధ్యక్షులు మొటే అంజయ్య,ఏనుగ నర్సింహా, నాగటి అంజయ్య, యాదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని కలిసిన వరంగల్ ఆర్డీఓ, పాలకుర్తి తహసిల్దారు..



తొవ్వ ,ప్రతినిధి . నవంబర్

ఇటీవల వరంగల్ ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన పి. సుమ పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. నియోజకవర్గ అభివృద్ధి, రెవెన్యూ శాఖ పనితీరు, ప్రజల సేవలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు సమాచారం..అదేవిధంగా తాజాగా పాలకుర్తి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి సరస్వతి కూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి, ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల పరిపాలన, భూసంబంధిత సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయం కొనసాగించాలన్నారు .ఈ సమావేశాలకు సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. నియోజకవర్గంలో ప్రజా సేవల వేగవంతమైన అమలుకు ఈ సమావేశాలు దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు..:

# విద్యార్థినిల పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి.



**జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్**

కేసముద్రం,నవంబర్ 25,తొవ్వ:

వమహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాల్వల మోడల్ స్కూల్ మరియు హాస్టల్ లో విద్యార్థులు ఆహారం మరియు ఇతర ఇబ్బందులకు గురవుతున్నారని మంగళవారం పర్యటించడం జరిగింది.. విద్యార్థినిలకు సరైన భోజనం అందించడం లేదు. కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమైన విషయం.హాస్టల్ లో విద్యార్థినిలు ప్రశ్నిస్తే ఇష్టారీతిలో మాట్లాడుతూ తిడుతున్నారు. అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడం అధికారుల చిత్తశుద్ధి అనేది ఇక్కడ స్పష్టం అవుతుంది..రేపటి తరాలకు బంగారు భవిష్యత్తును అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అన్నారు.

# జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 25:

మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శబరీష్ ను టి యు ఐ జె యు 143, మహబూబాబాద్ జిల్లా జర్నలిస్టులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ..ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు అనుమండ్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిక్షం, ఉపాధ్యక్షులు అమ్మటి వెంకన్న, సహాయ కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గుంటి శ్రీధర్, కోశాధికారి తప్పెట్ల రాజు, సీనియర్ జర్నలిస్టులు సత్యం, చందర్, అంబాల కుమార్, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 25**

రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలి.గ్రామాల్లో బిఆర్ఎస్ సానుభూతిపరులను, కేసీఆర్ అభిమానులను ఏకం చెయ్యాలి గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయి అని అన్నారు.రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల దగ్గరకు వెళ్లి వివరించాలని తెలిపారు.కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేలలో బిఆర్ఎస్ పార్టీదే హవా.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం లేక ఇన్ని రోజులు కాలయాపన చేసిందని అన్నారు.స్వల్ప కాలంలో ఎక్కువ వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మనకు ఉన్న ప్రతి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల



రాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగే నరసింహ ,పున్న వెంకటేశం, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, బందెల యాదయ్య,జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్.కె చాంద్ ,పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బత్తుల వెంకటేశం, జంగిలి నరసింహ, బాలగోని నరసింహ, మంటి లింగస్వామి ,కోళ్ల కిషన్ , జాడ సంతోష్ ,బొడ్డు ఆల్లయ్య, పోతరాజు శంకరయ్య, ఆవుల నరేందర్ ,దాసరి శ్రవణ్ రెడ్డి, బండ శ్రీధర్ రెడ్డి, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు ,మామిళ్ళ అశోక్, బొల్లం సతీష్, పున్న వెంకటేశం, గంగుల రాఘవరెడ్డి, ముక్కామల నరేందర్, బొడ్డుపల్లి రాజు ,కోడి పాండు ,ఎండి అజాజ్ , అమరేందర్ రెడ్డి, బొలుగుల కృష్ణ, నల్ల సైదులు, వంగాల యాదయ్య, గర్దాస్ కరుణాకర్, కేశ వీరస్వామి, అనంత చారి ,మామిళ్ల కుమార్ ,ఎండి మోసబ్ ,ఎండి అంజాత్ ,కల్లూరి నరేష్ ,చెరుకు ఉపేందర్, చిట్టిమల్ల అంజయ్య, వర్కల రవీందర్, మల్లేశం మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కుకుడాల మహేందర్ రెడ్డి

## ప్రధాన కార్యదర్శిగా లవణం ఉపేందర్





**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 25**

రామన్నపేట ప్రెస్ క్లబ్ కమిటీని గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి(సాక్షి) అధ్యక్షతన సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలో సమావేశం అయ్యారు. అనంతరం కమిటీని పునర్వ్యవస్థీకరణ చేయడం చేశారు.గౌరవ అధ్యక్షులుగా ఎండి తఖియోద్దిన్,(నమస్తే తెలంగాణ) తెలుసూరి మల్లేశం(శనార్థి తెలంగాణ),అధ్యక్షులుగా కుకుడాల మహేందర్ రెడ్డి(ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా లవణం ఉపేందర్(ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులుగా బోయపల్లి యాదయ్య(మనం), మద్దెగల్ల నరసింహ (జనం సాక్షి), కోశాధికారిగా జినుకల శ్రీనివాస్ (తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శిగా మీర్జా అర్షద్ బెగ్ (మన తెలంగాణ), ఆర్గనైజర్ గా మాంద్ర సత్యనారాయణ(ప్రజాతంత్ర), ప్రచార కార్యదర్శిగా బొడ్డు పరుశురాం(తొవ్వ) కార్యవర్గ సభ్యులుగా నడిగోటి కృష్ణ(ప్రజా సాక్షి)ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సీనియర్లు కనుతాల శశిధర్ రెడ్డి, ఎండి తఖియొద్దిన్, తెలుసూరి మల్లేశం లకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కు సన్మానం.

## వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యం లో.

**తొర్రూరు నవంబర్ 25**:నూతన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 101 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్గా 2026 సంవత్సరమునకు నూతనంగా ఎన్నికైన గౌరవనీయులు వాసవియన్ మంచాల విజయ్ కుమార్ తొర్రూరుకు విచ్చేసిన సందర్భంగా సి ఎన్ కే ఇన్ఫ్ర డెవలపర్స్ కార్యాలయం లో క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విజయకుమార్ గారిని శాలువా తో ఘనంగా సత్కరించడం అయినది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ , వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గోపారపు రామ ఉపేందర్ , వాసవి క్లబ్ ఆర్సి బిజ్జాల అనిల్ కుమార్ తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు గారు, కోశాధికారి గోపారపు నిరంజన్ వాసవి క్లబ్ బాధ్యులు బిజ్జాల వెంకటరమణ గారు, బోనగిరి వేణు మాధవ్ గారు, మహంకాళి వెంకటేశ్వర్లు నూతన గవర్నర్ మంచాల విజయ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు. క్లబ్ ఉన్నతికి సేవా కార్యక్రమాలకు తాము సహకరిస్తామని గవర్నర్ కు తెలిపారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు కోరుతూప్రధానమంత్రికి ఈ మెయిల్స్

## పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో చట్టం చేయాలి – టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి




**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 23:** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25 న స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రధాన మంత్రికి వినతిపత్రాలు ఇ మెయిల్/ పోస్ట్ ద్వారా పంపారు. ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్షకోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని, డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కార్యదర్శులు పి మంజుల, మండల నాయకులు కె రాజశేఖర్, ఎం ప్రవీణ్ కుమార్, యు శ్రీనివాస్, బి కృష్ణమూర్తి, కె శ్రీనివాస్, %ఎష్ట్ర% కృష్ణయ్య, బి బాబు, సోమేశ్వర్, వీరభద్రం, జ్యోతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారులకు పెద్దా పీట




**తొవ్వ ,ప్రతినిధి , ఏప్రిల్ 27:** కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారులకు పెద్దా పీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే పాలకుర్తి యశస్విని రెడ్డి అన్నారు , మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యపంపక అభివృద్ధి కోసం చేపట్టిన ప్రత్యేక చర్యలలో భాగంగా, మత్సశాఖ 100 శాతం రాయితీతో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం అమ్మాపురం గ్రామంలోని పెద్ద చెరువులో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి హాజరై చేపపిల్లలను చెరువులో విడుదల చేశారు. మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలు, గ్రామీణ రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందని, పెద్ద చెరువుల అభివృద్ధి మత్స్యోత్పత్తి పెంపుతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ మంజూరులో అవినీతి అక్రమాలను నిరోధించాలి (REWA )



**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 09:** రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ మంజూరులో అవినీతి అక్రమాలను నిరోధించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్ష ,కార్యదరులతో పాటు సభ్యులు మంగళవారం కలెక్టర్ కార్యాలయం లోని డిటిఓ ( జిల్లా ట్రెజరీ అధికారి ) ని కలిసి విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా రేవా జిల్లా అధ్యక్షులు సంక బద్రినారాయణ కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్, లు మాట్లాడుతూ గత 20 మాసాల నుండి ప్రభుత్వం వద్ద నుండి ఎలాంటి బకాయిలు రావడం లేదని , పెన్షన్ మంజూరి బకాయిల విషయంలో కార్యాలయ సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడి మానసిక వేదనకు గురి చేస్తున్నారని , అన్నారు. అదేవిధంగా పదవి విరమణ చెందిన ఉద్యోగులను గౌరవిస్తూ, ఎలాంటి కాలయాపన లేకుండా వారి నుండి ఏమీ ఆశించకుండా ఇబ్బందుల గురిచేయకుండా వెంటనే పెన్షన్ మంజూరు చేసి వారు చేసే సేవలకు గుర్తిస్తూ మనోవేదన గురి కాకుండా మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సోమా గోవర్ధన్ మురళీధర స్వామి, పళ్ళ వెంకన్న, రవీందర్, సుధాకర్ తదితర ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన వెంబడి ఉన్నవారే మన వారు.

## బీసిలను మోసం చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

### సర్వేలన్నీ మన వైపే ఉన్నాయి. సర్పంచులు మనమే గెలుస్తున్నాం ....

### మాజీ మంత్రి దయాకర్ రావు



**తొవ్వ ,పాలకుర్తి ప్రతినిధి ,డిసెంబర్ 09:** మన వెంబడి ఉన్నవారే మన వారు.అని పార్టీని వదిలి పోయినవారే నష్టపోతారని సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని అన్నీ సర్పంచులు మనమే గెలుస్తున్నామని . మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు , మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం, తొర్రురు మండల బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తొర్రురు మండలంలోని గ్రామ ఇంచార్జీలు గ్రామ నాయకుల వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ హాజరై మాట్లాడుతూ కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారాని సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని . బీసిలను మ్మెసం చేసిందే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంఅని . ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుందని . యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్థ ప్రభుత్వ పాలన వల్లనే.కెసిఆర్ హయంలో రాజు గా బ్రతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడినదన్నారు . తోరూరు మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలి.పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందాని ఎన్నికల వచ్చినా కేసీఆర్ ముఖ్యమంత్రి. గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిదన్నారు . కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది.తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తాం.ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం.బతుకమ్మ చీరలు బంధు పెట్టి ఇందిరమ్మ చీరలు అని మన ఆడబిడ్డలను మోసం చేసే కుట్ర జరుగుతుందికాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుంది దీనిపట్ల మనం అందరం జాగ్రత్తగా ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు! రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు..!!పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి. ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారన్నారు కార్యక్రమంలోతొర్రురు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ ,సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.




# అశ్లీల నృత్యం వివాదం

**హెూంగార్డును సస్పెండ్ చేసిన కృష్ణా జిల్లా ఎస్పీ**

**చిన్నారుల ఎదుట అసభ్య ప్రవర్తనతో వీడియో వైరల్**

**క్రమశిక్షణారాహిత్యం నిర్ధారణపై కఠిన చర్య**

**పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం అంటూ ఎస్పీ స్పష్టం**



**తొవ్వ ,విజయవాడ, 25 నవంబర్** ఓ ప్రైవేట్ వేడుకలో అసభ్యకర నృత్యం చేసిన హెూంగార్డు అజయ్ కుమార్‌పై కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కఠిన చర్యలు తీసుకున్నారు. చిన్నారుల సమక్షంలో ఓ మహిళతో కలిసి అశ్లీలంగా నృత్యం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వెంటనే స్పందించిన ఎస్పీ, క్రమశిక్షణా ఉల్లంఘన కింద అతడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన ఓ ప్రైవేట్ వేడుకలో హెూంగార్డు అజయ్ కుమార్ డీజే పాటలకు అసభ్య నృత్యం చేస్తూ కనిపించిన వీడియో స్థానికంగా పెద్ద చర్చనీయాంశమైంది. ప్రభుత్వ ఉద్యోగి, ముఖ్యంగా పోలీసు శాఖకు చెందిన సిబ్బంది ఇలా ప్రవర్తించడం ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారితీసింది. చిన్నారుల ఎదుటే ఇలాంటి ప్రవర్తన చూపించడం మరింత ఆగ్రహానికి కారణమైంది. సంబంధిత వీడియో పైస్థాయి అధికారుల దృష్టికి వెళ్లడంతో వెంటనే దర్యాప్తు ఆదేశాలు జారీ అయ్యాయి. అజయ్ కుమార్ ప్రవర్తన పోలీసు శాఖ క్రమశిక్షణ నియమాలకు విరుద్ధమని విచారణలో నిర్ధారణ అయింది. దీనిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి, ఇలాంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో హెూంగార్డు అజయ్ కుమార్‌ను తక్షణమే సస్పెండ్ చేయడంతో పాటు, భవిష్యత్తులో పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలకు రక్షణ కల్పించే శాఖలో పనిచేసేవారు క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

# చింతపల్లిలో ఘనంగా రైతన్నా- మీ కోసం కార్యక్రమం




**అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి నవంబర్ 25:** రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “రైతన్నా – మీ కోసం” కార్యక్రమం చింతపల్లి మండలంలోని ఎర్రబొమ్మలు, కొమ్మంగి, కొత్తపాలెం-1, తాజంగి-2 సచివాలయాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రోబ్బ హస్వంత్, డైరెక్టర్ చెన్నకేశవ, గ్రామితి అధ్యక్షులు మామిడి రాజుబాబు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మహేంద్ర, మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ పాల్గొన్నారు.రాబోయే 2026%-%27 సంవత్సరాలకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలను మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు హస్వంత్ రైతులకు తెలియజేశారు.కొత్తపాలెం పంచాయతీ భీమాసింగి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పోటుకూరి సత్తిబాబు, గ్రామ సచివాలయం అధికారి మనోజ్, వ్యవసాయ పిసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు సెగ్గే రామారావు గ్రామ పెద్దలతో కలిసి రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అమలు చేయబోయే భవిష్యత్ వ్యవసాయ ప్రణాళికలను వివరించారు.రైతులు అవకాడా, సిల్వర్ కాఫీతో సహా ఆరు రకాల మొక్కలు, అలాగే వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు ఏలా తెలుసుకోవాలో వివరించారు. రైతు తలసరి ఆదాయం పెంపు కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గ్రామ ఆరోగ్య సహాయకురాలు, గ్రామ రెవెన్యూ అధికారి, సహాయక వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారి తదితరులు పాల్గొన్నారు .

# రైతులు ధాన్యాన్ని ఐకెపి సెంటర్ లో అమ్ముకోవాలి

## సంక్షేమ పథకాలు అమలులో రాష్ట్రం ప్రథమం,
## ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ప్రభుత్వం లోకి వచ్చాము,
## పేదలకు ఇచ్చిన ఇండ్ల లోను టిఆర్ఎస్ నాయకుల దోపిడి,
## కాంగ్రెస్ ప్రభుత్వంలో శరవేగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం,
## డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 25,**



ఆరుగాలం కష్టపడి ఎండనక వాననక చీడపీడల పురుగులకు పిసికారులు చేసి కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకొని మద్దతు ధరతో లాభం పొందాలని డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు, మంగళవారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ ను ప్రారంభించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. రైతులకు మంచినీరు



అందుబాటులో ఉంచాలని అన్నారు. వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల తీసుకువచ్చిన ధాన్యాన్ని తరుగు అనే ముచ్చట రాకుండా తీసుకోవాలని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆడబిడ్డలు ఎన్నికల్లో ఆశీర్వదిస్తేనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని వారికి ఎంత చేసినా కూడా తక్కువేనని అన్నారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఆడపడుచు బలోపేతంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను బ్యాంకుల ద్వారా డోక్రా మహిళలకు కోట్లాది రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని ఆడపడుచులందరూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటూ ఆశీర్వదించాలని కోరారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి లబ్ధిదారుల దగ్గర లక్షల రూపాయలు లంచాలు తీసుకొని పంచుకున్నారని అన్నారు. కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఒక్క ఇంటి నిర్మాణదారుడు దగ్గర కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పనులు చేసి పెడుతున్నారని అన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి. ఎంపీడీవో కే వీరబాబు. తాసిల్దార్ విజయ. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్. మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం. పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి. బండి లక్ష్మారెడ్డి. ప్రధాన కార్యదర్శి ఆవిరిమోహన్రావు. బాలగాని శ్రీనివాస్. టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్. సీనియర్ నాయకులు దైదభద్రయ్య. మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్. డాక్టర్ వీరన్న నాయక్. బెడద వీరన్న. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిరోలు పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ

**సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలను గుర్తించాలి,**

**సజవుగా పంచాయతీ ఎన్నికలు జరగాలి,**

**పలు రికార్డులను పరిశీలించిన**

## జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 25,**



సిరోలు మండలంలోని సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలను పరిశీలించి పంచాయతీ ఎన్నికలు సజవుగా జరిగేటట్లు చూడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు, మంగళవారం సిరోలు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సిఐ రాజకుమార్ తో కలిసి సందర్శించారు. స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్ ను పెండింగ్లో ఉన్న కేసుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే గ్రామ పచాయతీ ఎన్నికలకు పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉండాలని మండలం పరిధిలోని ఎన్ని గ్రామాలు ఉన్నాయి ఎన్ని తండాలు ఉన్నాయి వాటిలో సమస్యత్మకంగా ఉన్న గ్రామాలు తండాలను గుర్తించి, రౌడీషీట్ ఓపెన్ అయి ఉన్న వ్యక్తులను స్టేషన్కు పిలిపించి వారిని ప్రశాంతంగా ఉండాలని సూచించాలని అన్నారు. గత ఎన్నికల్లో ఏ గ్రామంలోనైనా గొడవలు జరిగాయా జరిగినట్లయితే వ్యక్తులు ఎవరెవరు ఉన్నారు ఆ వ్యక్తులు ఇప్పుడు ఉన్నారా లేరా తెలుసుకొని వారిని స్టేషన్కు బైండ్ ఓవర్ చేసుకోవాలని సూచించారు. సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలలో (విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ లను నియమించి ప్రతిరోజు గ్రామాలను సందర్శించే విధంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఉంటే వెంటనే స్టేషన్ కు కనెక్టివిటీ తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే నిర్మొహమాటంగా తెలపండి వాటిని పరిశీలించుకుందాం, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావచ్చని ఆయన సిబ్బందికి సూచించారు. ఎస్పీ వెంట మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్, మరిపెడ ఎస్.ఐ వీరభద్రం, సీరోల్ ఎస్.ఐ సంతోష్ సిబ్బంది ఉన్నారు.



# పేదలకు సేవ చేయడమే మనందరి లక్ష్యం

## .జల సంరక్షణలో జాతీయ సాయిలో అవార్డు రావడం అభినదనీయమని
## దిశా సమావేశంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, నవంబర్ 25,**





పేదలకు సేవ చేయడం మనందరి బాధ్యత అని జల సంరక్షణలో జాతీయ స్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు ఎంపీ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార మానిటరింగ్ కమిటీ) సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు ముందుగా జల సంరక్షణ కై వివిధ చర్యలని చేపట్టి కేంద్రం నుండి జిల్లా కి జల పురస్కారం వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని ఎంపీ, శాసనసభ్యులు అభినందించారఅనంతరం... జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్య, వైద్యం, ఆరోగ్యం, జాతీయ రహదారుల విభాగం, రోడ్ల భవనాలు, తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి ని క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు.కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు ముఖ్యంగా వైద్య శాఖ అధికారుల పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో సాధారణ డిలీవరీలు ఎందుకు జరగడం లేదని సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. గ్రామాలలో మహిళా గర్భధారణ జరిగినప్పటి నుండి ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ చేస్తున్నప్పటికి డిలివరీ సమయానికి ఆపరేషన్ ఎందుకు చేయాల్సి వస్తుందని అన్నారు. సాధారణ డిలివరీలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించార జిల్లాలో విద్యాశాఖను బలోపేతం



చేసేందుకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు దిక్సూచి అనే కార్యక్రమాన్ని చేపట్టి.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారుకేవలం విద్యలోనే కాక.. క్రీడల్లో, సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్ లో వారి కేరిర్ కి అవసరమయ్యే ప్రధాన అంశాల్లో ప్రతిరోజు దిక్సూచి అనే పిరియడ్ ద్వారా వారికి శిక్షణను అందిస్తున్నామన్నారు స్పోకెన్ ఇంగ్లీష్ లో మెలుకువల పైన నెల రోజుల పాటు టీచర్ లకు ఆన్లైన్ లో శిక్షణ ఇప్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారువిద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై.. హెల్త్ కార్డులను అందించి... స్పెషల్ డ్రైవ్ ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అన్ని టెస్టుల నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పై వారి తల్లిదండ్రులకు ఒక భరోసా ఇస్తున్నామన్నారురక్త హీనత ని అరికట్టెందుకు టీచర్ల ముందే పిల్లలుఅనేమియా టాబ్లెట్ వేసుకునేలా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారుఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో జిల్లాను మొదటి స్థానం లో నిలబెట్టేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తున్నామన్నారు ఈ సమావేశం లో డి ఆర్డీ వో వసంత, దిశా కమిటీ సభ్యులు మాధవి, వెంకటేష్, వివిధ శాఖ లకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# బాలికల రక్షణకు బాసటగా నిలుస్తాం..

- తప్పటడుగులు వేస్తూ మోసపోవద్దు
- భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి
- షీ టీం ఎస్సై పెండెల సునంద

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, నవంబర్ 25**




తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళల ఫార్మసీ కాలేజ్, మహబూబాబాద్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ ఉమెన్ సేఫ్టీ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సు చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య పక్తగా మహబూబాబాద్ షీ టీం ఎస్సై పెండెల సునంద హాజరై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సునంద మాట్లాడుతూ..మహిళలు, చిన్నపిల్లలు, బాలికలు, విద్యార్థినిలకు షీ టీం భరోసాగా నిలుస్తుందన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచుతామని వివరించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నేషనల్ ఉమెన్స్ సేఫ్టీ డే సందర్భంగా లయన్స్ క్లబ్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థినిలు సోషల్ మీడియాతో జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. షీ టీం యొక్క మొబైల్ నెంబర్ 8712656935 కు ఫిర్యాదు చేయవచ్చునని ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిలు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. మీ కాలేజీ మరియు హాస్టల్ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మైక్రో డిస్ట్రిక్ట్ బాధ్యులు అనుమాల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు పీ.వీ.ప్రసాద్, సాదుల సురేష్ బాబు, మాలె కాశీనాథ్, ప్రభుత్వ మహిళ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. హేమలత గారు మరియు వైస్ ప్రిన్సిపాల్ రోసీ మేడం, అధ్యాపలు కల్పన, అన్నపూర్ణ, సనా, సునీత తదితరులతో పాటు విద్యార్థినులు,షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.